**విలేకరులు కావలెను**

ప్రతిజ్ఞ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
వేణు
7032356032

ప్రతిజ్ఞ
తెలుగు దిన పత్రిక
ప్రజాహితం - మా అభిమతం



PUBLISHED FROM : హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి   ఎడిటర్ : మోదుగు వేణు   బుధవారం 3 జూన్ 2026

# ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

**అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న మల్లు భట్టి -రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య -బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ**



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

**-పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**
**-ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి**
**-అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం**
**-4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి**
**-30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చామన్న సీఎం**



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2: ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

**పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్**
**రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం**
**ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు**
**పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు**



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు. ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి మైదానంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ, సహకార, చేనేత ఉ జౌళి శాఖల మంత్రి...**



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ, సహకార, చేనేత ఉ జౌళి శాఖల మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అధికారులచే గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది.

# నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

**తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026**
**మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**
**వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం**
**న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు**



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2: తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది. వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు-2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు. ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అక్కిరాజు గణేష్

ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2



తెలంగాణ రాష్ట్రం అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు... కోట్లాది ప్రజల ఆకాంక్షలకు, దశాబ్దాల పోరాటాలకు, వేలాది మంది అమరవీరుల త్యాగాలకు ప్రతీక. ఎన్నో ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ర్యాలీలు, ప్రజా పోరాటాలు, విద్యార్థుల ఉద్యమాలు మరియు సామాన్య ప్రజల అచంచల సంకల్పం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. కుల, మత, వర్గ, ప్రాంత భేదాలకు అతీతంగా తెలంగాణ సమాజంలోని ప్రతి వర్గం ఈ ఉద్యమంలో భాగస్వాములైంది. విద్యార్థులు, యువత, రైతులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు మరియు ప్రజాసంఘాల సమిష్టి కృషి తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసింది. ఈ రాష్ట్రం కోసం తమ జీవితాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న శ్రీమతి సోనియా గాంధీ గారికి తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారు. ఆమె చూపిన రాజకీయ సంకల్పం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గం సుగమం చేసింది. నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం లక్ష్యాలుగా తెలంగాణ మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులందరికీ నా ఘన నివాళులు. వారి త్యాగస్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిదాయకం.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

-పాల్గొన్న శాసనసభ్యులు కోరం కనకయ్య

ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2 ఇల్లందు నియోజక వర్గం

ఇల్లందు అధికార శాసనసభ్యులు కార్యాలయం మరియు మార్కెట్ కమిటీ యార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్యాల వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తివర్ణ పథకావిష్కరణ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు అమరులైన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఉద్యమాలు పోరాటాలు స్మరించుకుంటూ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు వివిధ మున్సిపల్ కౌన్సిలర్లు ఇల్లందు పార్టీ పట్టణ అధ్యక్షులు బోళ్ల సూర్యం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండల రామ మహేష్ కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాలు విజయవంతం



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2 ఇల్లందు నియోజకవర్గ

ఇల్లందు ప్రాంతంలో వివిధ ఏరియాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎన్నో త్యాగాలతోని ఎన్నో పోరాటాలతోని ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితము రాష్ట్రం ఏర్పాటు ఏర్పాటు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో ఉవ్వెత్తున ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకోలు బంద్ లు ఆమరణనిరాహార దీక్షలు చేసి కేంద్రాన్ని మెడలు వంచి తీసుకొచ్చిన తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు రాష్ట్రం ఏర్పాటు కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసి. రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివల్ల అర్పిస్తూ తల్లి తెలంగాణ విగ్రహానికి పూల దండలు వేసి జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు చేస్తూ కార్యక్రమాలు విజయవంతం చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి హరిప్రియ నాయక్ ఉద్యమ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి జి బి కేస్ నాయకులు ఎస్ రంగనాథ్ బి ఆర్ ఎస్ ఉద్యమ నాయకులు జిల్లా నాయకులు సత్యనారాయణ నాయకులు జెకె శ్రీను పట్టణ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జబ్బర్ మండల అధ్యక్షులు శీలం రమేష్ ఖమ్మం పాటి రేణుక నాయకుడు దేరంగుల పోశం వసంతరావు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథిగా మల్లాది హనుమంతురావు

ప్రతిజ్ఞ పత్రికజూన్ 2 మధిర రిపోర్టర్





మధిర: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవదినోత్సవం వేడుకలు మధిర నియోజకవర్గం తెలుగుదేశపార్టీ కార్యాయంలో ఉదయం 8:30 గంటలకు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర విభజనకోసం పోరాడిన ప్రొఫిసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం జయ జయహే మనతెలంగానా గీతాలాపన చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లాది హనుమంత రావుమార్నిడి పుల్లారావు బోడెపూడి రేవతి ములకలపల్లి వినయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మద్దతు లేఖ ఇచ్చారన్నారు. ప్రాంతాలుగా విడిపోయిన తెలుగు వారమంతా ఒక్కటే, మనగౌరవన్నికాపాడుకుందామని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అని పార్టీపుట్టిందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో అని జాతీయ పార్టీలు ఏ రాష్ట్రంలో అయినా పోటీచేసే హక్కువుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రతీతిష్ట ఆత్మ కంగా తీసుకున్న గృహలక్ష్మి పథకాన్ని వేలైంత త్వరగా అమలు అమలుచెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్ల సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు పాశం రామనాథం వీరవల్లి కోటేశ్వరావు మన్నేపల్లి రత్నకుమారికోనేరు రాణిగద్దం మల్లిఖార్జున అనుమోలు షతీష్ వేల్పుల కొండగద్దల నరసింహారావు కేశవపట్నం రామయ్య చెన్నం స్వామికృష్ణమూర్తి పోతినేని కోటేశ్వరావు ఈదర వెంకటేశ్వరావు వట్టికొండ మోహనరావు సిరపంగి ఆశీర్వాదం మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ప్రతిజ్ఞ పత్రిక జూన్ 2 మధిర రిపోర్టర్

మధిర: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రసంగంఏర్పడే 13 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలందరికీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలంగాణ సందర్భంగా మధిర పట్టణంలోని భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ మనకంటే ముందు ఒక మిత్రబృందం వచ్చారు. మేము 1969 తొలిదశ ఉద్యమకారులం తెలంగాణ రాష్ట్ర సాధనలో మా పాత్ర కూడా ఉన్నది అనివాస్తవం 1969 కంటే ముందే ఈ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రం కావాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని అనేకమంది పెద్దలు మాట్లాడారు కానీ 2014 జూన్ 2వ తారీకు వరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకుండా ఈ రాష్ట్రాన్ని దోపిడీకి గురిచేసినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీకానీ, 2001వ సంవత్సరంలో ఒకే ఒక్క బక్కపలచని మనిషి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో ఇక తెలంగాణ రాకపోతే నేను ఢిల్లీ నుంచి హైదరాబాద్ రాను అని చెప్పేసి బయలుదేరినటువంటి ఏకైక వ్యక్తి కేసీఆర్ అనేటువంటి విషయాన్ని మనం గమనించాల్సి నటువంటి అవసరం ఉన్నది32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి పార్లమెంట్‌లో బిల్లు పెట్టే విధంగా ఆనాడు మరి నిరాహార దీక్ష చేస్తేకేసీఆర్ చచ్చిపోతే ఇక తెలంగాణ అనేది నానాటికీ ఉండదు అని కొంతమంది కలలు కన్నారు. కానీ ప్రజా ఉద్యమం ఊపిరి పోసుకున్న తర్వాత కేసీఆర్ యొక్క పట్టుదల, కేసీఆర్ యొక్క దీక్ష ఈయన్ని కూడా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే దానికోసం మరి అన్ని కూడా అందరూ కూడా సకల జనులు కేసీఆర్ వెంట ఉన్నారు.ఆనాడు తెలంగాణ అడిగితే ఏమన్నారు పాలకులు ఆనాడు ఉన్నటువంటి ఆంధ్ర పాలకులు కొంతమంది మీకు అన్నం వండటం కూడా రాదు మేమే నేర్పించాం మీకు వ్యవసాయం చేయటం రాదు మేమే నేర్పించాం మీకు పరిపాలన చేతకాదు మేమే నేర్పించాం అందుకని మీ రాష్ట్రం మీకొస్తే మీరు ఎలా పరిపాలన చేసుకుంటారు అని చెప్పేసి మాట్లాడారుకానీ అనతికాలంలోనే 2014 జూన్ 2వ తారీఖు నాడు రాష్ట్రం వచ్చిన వెనుక ప్రమాణ స్వీకారం చేసినటువంటి తెలంగాణ స్వప్నికుడు తెలంగాణ సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరైతే ఎద్దేవాగా మాట్లాడారో ఎవరైతే అవహేళనగా మాట్లాడారో వాళ్లందరి నోళ్లు మూయించే విధంగా ఈ భారతదేశంలోనే ఒక ఉన్నతమైనటువంటి రాష్ట్రంగా 29వ రాష్ట్రంగా వెనుక ఏర్పడినా అన్నిటికంటే అగ్రగామి రాష్ట్రంగా నిలిపినటువంటి మహానుభావుడు కేసీఆర్ అనేటువంటి విషయాన్ని మనం గమనించాలిమరి మన ప్రాంత ప్రజలకు బాగా తెలుసు ఈ గ్రామంలో ప్రతి ఇంటికి ఒక ఇన్వర్టర్ ఉండేది 2014 కంటే ముందు కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మరి కరెంట్ ఇస్తా ఉంటే ఇస్తుంటే అది సాధ్యం కాదు అని మాట్లాడారు. 'మీ కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకోవటమే అన్నారు. కానీ భారతదేశంలోనే 24 గంటల పాటు విరామం లేకుండా ఇళ్లకు వ్యవసాయానికి కరెంట్ ఇవ్వచ్చు అని చేసి చూపించినటువంటి ఏకైక మాగాడు ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా ఒక్కసారి ఆలోచించండి.దాసి దాసి దయ్యాల పాలు చేసినట్టు మరి ఈయన కాసిన నక్కల పాలు చేసినట్టు తొమ్మిదిన్నర సంవత్సరాలు పరిపాలించి 7 వేల మెగావాట్లు ఉన్నటువంటి కరెంట్‌ని 21 వేల మెగావాట్లు చేసి ఈ దౌర్భాగ్యులకు అప్పజెపితే ఈరోజు కరెంట్ గంట గంటకీ పోతా ఉంది కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఆలోచించాలని చెప్పేసి నేను అడుగుతా ఉన్నా పోతుందా లేదా కరెంట్ 7 వేల మెగావాట్లు ఎక్కడ అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనుమూరు వెంకటేశ్వర్లు అరిగే శ్రీనివాసరావు యన్నం శెట్టి అప్పారావు రంగిశెట్టి కోటేశ్వరరావు బిక్కీ కృష్ణ ప్రసాద్ చావా వేణు వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రతిజ్ఞ దినపత్రిక జూన్ 2 ఖమ్మం రూరల్

తెలంగాణ ఆవిర్భవదినాన్ని పురస్కరించుకొని మనం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వారి కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. సంఘం యొక్క గౌరవ సలహాదారులు అద్దాలకు నరేందర్ గారు జాతీయ జెండాను ఆవిష్కరిస్తూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎన్నడు మర్చిపోము అంటూ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ తల్లికి జై తెలంగాణ అంటూ నినాదాలతో కదం తొక్కుతూ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ గారితో పాటు గౌరవ అధ్యక్షులు ఉపేందర్ సంఘం అధ్యక్షుడు నూనావత్ కిషన్ ఉపాధ్యక్షులు నజీర్ పాషా భద్రం గారు సెక్రెటరీ జానీ గారు ట్రెజరర్ ఆకుల సైదులు గారు నామల నరసింహారావు గారు కత్రం గిరి గారు గట్ల అంజయ్య గారు పుట్ల రఘుబాబు గారు హనుమంతరావు గారు రాంబాబు గారు మరియులివ ద్లకొండ శ్రీను గారు వీరబాబు గారు పాల్గొనడం జరిగింది.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన

-CI D. మధు సర్కిల్ ఆఫీస్




ప్రతిజ్ఞ పత్రిక మే 2 మధిర రిపోర్టర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మధిర రూరల్ సర్కిల్ ఆఫీసులో జెండా ఆవిష్కరణ చేసిన CI Dమధు కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఆఫీస్ సిబ్బంది.

# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రతిజ్ఞ జూన్ 2

తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12 సంవత్సరాల సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టీడీపీ కార్యాలయంలో టిడిపి జెండా మరియు జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులు ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, ల చిత్రపటాలకు నివాళులర్పించి ఘనంగా తెలంగాణ ఆవిర్భవ వేడుకలు నిర్వహించి, తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోవాలని ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, దానికి ప్రభుత్వాలు, పాలకులు, నిబద్ధతతో వ్యవహరించాలని లేకుంటే తెలుగుదేశంపార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని హెచ్చరించారు,నాయకులు ఒక్కొక్కరుగా మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించు కున్నారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, పారిస్ వెంకన్న, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, గుండెపిన్ని నాగేశ్వరరావు, బోయిన వెంకన్న, మహిళా నాయకురాళ్ళు మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, సౌలం లావణ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కూచిపూడి జై, కన్నీటి పృథ్వి, నల్లమల శ్రీనివాస్, బోడెపుడి రవి, చంద్ర రవి, అశ్విని కుమార్, రాయల కోటేశ్వరరావు, బిక్షపతి, నల్లమోతు సత్యనారాయణ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, చారి, నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ దోపిడీకి కాంగ్రెస్ పాలనతోనే స్వస్తి





- మద్దినేని బేబీ స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

ప్రతిజ్ఞ జూన్ 2

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అవినీతి పాలనతో అప్పులపాలైన తెలంగాణను, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, ప్రగతి పథంలో నడిపిస్తోందని కొనియాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. గత పదేళ్లలో నిశ్చేష్టంగా మారిన పాలేరు నియోజకవర్గాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇళ్లు, రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలతో ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే కార్యక్రమాన్ని క్రియాశీలంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై ఏన్కూర్ పోలీసుల దాడి 10 మంది పట్టివేత

-అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం కల్లూరు సబ్ డివిజన్

ప్రతిజ్ఞ జూన్ 2

మేడేపల్లి గ్రామ శివారులో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు మేడేపల్లి గ్రామ శివారులో ఆకస్మికంగా దాడి నిర్వహించారు. దాడి సమయంలో నగదు పెట్టి పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ. 7,500/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది.స్వాధీనం చేసుకున్న వస్తువులు రూ. 7,500/- నగదు ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక దృష్టి సారించింది.గ్రామాలు మరియు శివారు ప్రాంతాల్లో నిరంతరం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వసుందర యాదవ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, కల్లూరు సబ్ డివిజన్ మాట్లాడుతూ, జూదం మరియు పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్లూరు వసుందర యాదవ్ కోరారు.



# వరంగల్ పశ్చిమలో 507 ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ.. లబ్ధిదారుల సొంతింటి కల సాకారం

ప్రతిజ్ఞ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 2 జూన్ 2026

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో నిర్మించిన 507 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లక్కీ డ్రా విధానం ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు మంత్రి శాయంపేటలోని ఇళ్ల సముదాయాన్ని సందర్శించి నిర్మాణాల నాణ్యత, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూడాలన్న తన కల నెరవేరిందన్నారు. గృహరహిత కుటుంబాలకు సొంత గూడు కల్పించడం ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సుమారు 23 వేల మంది అర్హులైన గృహరహితులు ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో అత్యంత అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా పట్టణ ప్రాంతంలో ఇంటి స్థలాల కొరత ప్రధాన సవాలుగా ఉందన్నారు. త్వరలోనే మూడో దశ రెండు పడకల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడనున్నట్లు వెల్లడించారు. ఇళ్ల పంపిణీలో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని, అర్హతే ఏకైక ప్రమాణమని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇళ్ల కేటాయింపు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు తమ సొంతింటి కల నెరవేరిందంటూ ఆనందం వ్యక్తం చేశారు.




## జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు

-న్యాయ స్థానం జడ్జి దీప్తి వేముల




ప్రతిజ్ఞ పత్రిక జూన్ 2 మధిర రిపోర్టర్

మధిర: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిరలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మధిర న్యాయస్థానం జడ్జి శ్రీమతి దీప్తి వేముల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం మరియు సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పన్నెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాలలో సాధించిన పురోగతిని కొనియాడారు ప్రజలు రాజ్యాంగ విలువలను పాటిస్తూ శాంతి సామరస్యం మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థాన సిబ్బంది న్యాయవాదులు మరియు పోలీస్ అధికారులు ఇతర అధికారులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా

-తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ప్రతిజ్ఞ పత్రిక జూన్ 2 మధిర రిపోర్టర్

మధిర: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు భారతీయ జనతా పార్టీ మధిర టౌన్ మరియు మధిర మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం జరిగిన పోరాటాలను త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. బీజేపీ టౌన్ మరియు మండల అధ్యక్షులు శివరాజు సుమంత్ గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్ చిలువేరు సాంబశివరావు గుండా చంద్రశేఖర్ రెడ్డి పాపట్ల రమేష్ మండల ఉపాధ్యక్షులు యలమర్తి వీరబ్రహ్మాం టౌన్ ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర మణికంఠ బొడ్డు మాధవసాయి పగడాల నాగేంద్రబాబు వీణ గౌసుద్దీన్ చక్రవర్తుల వరదరాజన్, బొడ్డు రామకృష్ణ ఖ కృష్ణవేణి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రతిజ్ఞ పత్రికజూన్ 2 మధిర రిపోర్టర్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిరలోని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధని కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## కామంచికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



ఖమ్మం రూరల్ జూన్ 2(ప్రతిజ్ఞ దినపత్రిక )

కామంచికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరమణి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది . సర్పంచ్ బొప్పి ప్రభాకర్ మరియు వార్డ్ నంబర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు పోరాడి సాధించుకున్న తెలంగాణ మరింత ఎక్కువగా అభివృద్ధి చెందాలని దేశానికే తలమానికంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉండేటి చిరంజీవి, ప్రతాపనేని రవి,బొప్పి రమాదేవి,బండారు నాగేశ్వరరావు,అమరబోయిన నీలమ్మ,గ్రామ పెద్దలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామ దీపికలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

ప్రతిజ్ఞ జూన్ 2



సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం నాయకుడు కూరాకుల గోపి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో గోపి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న గోపి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు గోపి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని నామ ప్రార్థించారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

-ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



ఖమ్మం బ్యూరో జూన్ 2 (ప్రతిజ్ఞ పత్రిక)



ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించి వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించారు. ఈ కార్య క్రమంలో భాగంగా 2026 మార్చి వార్షిక పరీక్షల్లో ప్రథమ ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభి నందించారు. అలాగే నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ యువత తెలంగాణ అభివృద్ధికి బలమైన శక్తిగా నిలవాలని విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో అమరవీరులకు నివాళులు

ప్రతిజ్ఞ జూన్ 2

ఖమ్మం : తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ అమరవీరుల స్థూపం వద్ద టిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి గట్టు కరుణ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు తీరిన రోజు జూన్ 2 అని సామాజిక తెలంగాణ అంశంగా మరోసారి ఉద్యమం చేయవలసిన అవసరం ఉన్నదని గుర్తు చేశారు . నీళు నిధులు నియామకాల పేరుతో ఆనాడు రాష్ట్రంలో ఉండబడినటువంటి సకల జనం వర్గాల ప్రజలు నిలబడి కలబడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పూర్తిస్థాయిలో ఆకాంక్షలను నెరవేర్చుకో లేకపోయిందని అన్నారు . ఆనాడు మలిదశ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు తమ ప్రాణాలని తునప్రాయంగా రాష్ట్ర సాధన కోసం అర్పిస్తే ఆ కుటుంబాలకు ఆదుకున్న పాపాన గత పాలకులు పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజా పాలన పేరుతోనే రేవంత్ రెడ్డి సర్కారు మేనిఫెస్టోలో పెట్టి అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ ఇస్తామని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇస్తాము ఇంటి నిర్మాణం కోసం అని అనేక వాగ్దానాలు చేసి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత 420 హామీలను విస్మరించాలని ఎద్దేవా చేశారు . జూన్ 2 ఈనాడు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రేవంత్ రెడ్డి అమరవీరుల కుటుంబాలను ఆదుకునేటటువంటి పెన్షన్ విధానాన్ని ఉద్యమకారులకు 250 గదాల ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయిస్తూ తన ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలన్నీ నెరవేర్చాలని ఆడపిల్లలకు స్కూటీలు , మహిళలకు 2500 కళ్యాణ లక్ష్మి పేరుతో ని తులం బంగారం హామీలను నెరవేర్చుకోవాలని కాణిపాక్షంలో ప్రజా పోరాటాలు తప్పవని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ , షేక్ నవాజ్ , సతీష్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు .



# వేపకుంట్లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మం బ్యూరో జూన్ 2 (ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం జిల్లా: రఘునాధపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి జెండా ఆవిష్కరణ చేశారు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొని జాతీయ గీతాన్ని పాడి జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి మాట్లాడుతూ పాఠశాలలో మాలిక వసతులు విద్యార్థిని విద్యార్థులకు జూన్ 12 ఉంటే అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నాయని గ్రామ పెద్దలకు తల్లిదండ్రులకు తెలియజేశారు అలాగే కొత్తగా విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పిల్లలకు పోషక ఆహారం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేపకుంట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు సాధించుకున్న తెలంగాణ మరింత ఎక్కువగా అభివృద్ధి చెందాలని దేశానికి తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేలాల అశ్విని గురవయ్య, సెక్రటరీ అనిల్, మాజీ సర్పంచ్ దార శ్యామ్, ఉపాధ్యాయినీ



ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఆశా కార్యకర్తలు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొనీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం పాల్గొన్న సర్పంచ్ యండపల్లి రమాదేవి, సత్యం





ఖమ్మం బ్యూరో జూన్ 2 (ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం నియోజకవర్గం: రఘునాథపాలెం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మొదటి దశ ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తవుతున్నాయి అందులో భాగంగా రేగులచలక దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు రేగులచలక లో మొట్ట మొదటి ఇల్లు గృహప్రవేశం చేసిన సందర్భంగా సర్పంచ్ యండపల్లి రమాదేవి సత్యం దంపతులు పాల్గొని ఆ ఇంటికి పెద్దన్నలా వ్యవ హరించి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నున్న వెంకటేశ్వరరావు, కోయచలక ఉప సర్పంచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి కె. ఆదాం, గ్రామ శాఖ అదక్షులు యండపల్లి జగన్మోహనరావు, వార్డు సభ్యులు ఎండపల్లి నరసయ్య, పెరుమాళ్ళపల్లి మాధవి, కొర్లపాటి భాగ్యమ్మ, పగిడిముక్కుల వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు భూషయ, వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా

-గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయం

ప్రతిజ్ఞ జూన్ 2 ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి . ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకులైన మహనీయుల సేవలను కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు . తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి ప్రతి తరానికి ఆదర్శమని అన్నారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్య, వ్యవసాయం, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాలలో విశేష పురోగతి సాధించిందని అన్నారు. ప్రజలకు విజ్ఞానాన్ని అందించడంలో గ్రంథాలయాల పాత్ర అత్యంత కీలకమని, పౌర గ్రంథాలయ శాఖా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రంథాలయ భవనాల ఆధునీకరణ , నూతన గ్రంథాల కొనుగోలు , డిజిటల్ సేవల విస్తరణ , పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రత్యేక అధ్యయన సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నేటి యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఉద్యోగ నియామకాల ద్వారా గ్రంథాలయ సేవలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరువవడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు . ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని కేంద్ర , శాఖ మరియు గ్రామీణ గ్రంథాలయాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని , గ్రంథాలయ సెస్ నిధుల సమర్థ వినియోగం ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. విజ్ఞాన సమాజ నిర్మాణంలో



గ్రంథాలయాల పాత్రను మరింత బలోపేతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు . పాఠకులకు నాణ్యమైన సేవలు అందించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ కట్టుబడి ఉందని, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కె.కరుణ కుమారి, సిబ్బంది సంతోష్ , వి. అఖిల్, జె. భాస్కరరావు, బాబు, నవీన్, వెంకటేశ్వర్లు, శ్రీమతి విజయకుమారి , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకొని జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది .